VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 08 జూన్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 338

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






## కార్మికుల మద్దతు కాంగ్రెస్‌కే

హైదరాబాద్: జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ద్వారా కాంగ్రెస్ జెండా ఎగుర వేశామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కార్మికుల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించిన మొగుళ్ల రాజిరెడ్డి అభినందన సభ ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం. సింగరేణి, జలమండలి వంటి సంస్థలను భారాస నాయకులు తమ గుప్పిట్లో పెట్టుకుని కార్మికులను ఇబ్బందులకు గురిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కార్మికులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. రానున్న రోజుల్లో కార్మిక సంక్షేమం కోసం మా ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, నాగన్న గౌడ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఎందుకివ్వరు?



"హైదరాబాద్ మహా నగరానికి మెట్రో రెండో దశ కావాలి.. రీజినల్ రింగ్ రోడ్డుకు అనుమతులు ఇవ్వాల్సిందే.. మూసీ ప్రక్షాళన జరగాల్సిందే.. తెలంగాణలో పండించిన వడ్లు, మక్కలు, జొన్నలను కేంద్రం కొనాల్సిందే.. వీటి కోసం 15వ తేదీ తర్వాత కార్యాచరణ చేపడతాం"

- 50 సార్లు ఢిల్లీ వెళ్లినా స్పందించరేం?
- తుమ్మిడిహెట్టి, మెట్రోను కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు
- మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్ కావాల్సిందే..
- 70 లక్షల టన్నుల ధాన్యంలో
- 50 లక్షలే కొంటామంటే ఎలా?
- వీటన్నిటిపైనా 15 తర్వాత కార్యాచరణ చేపడతాం
- ఉప్పల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

-2లో

ప్రగతి పనులకు శ్రీకారం ఉప్పల్ భగాయత్‌లో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన వాటిలో.. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవనం, టీకేఆర్ కాలేజీ జంక్షన్ నుంచి మందమల్లమ్మ జంక్షన్ వరకు ఆరు లేన్ల బై డైరెక్షనల్ ఫ్లై ఓవర్, కంటోన్మెంట్ ఏఓసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రహదారి, ఉప్పల్‌లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణాలు ఉన్నాయి. ఏకీకృత బిల్లుల చెల్లింపు విధానం అందుబాటులోకి తీసుకువచ్చే క్యూర్-1 యాప్‌ను సీఎం ప్రారంభించారు. తెలంగాణ సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఖత్రి) భవనాన్ని ప్రారంభించారు. వంజరి కుల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను పొలిమేరలకు రాకుండా ఆపేవారు ఇంకా పుట్టలేదు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనను పొలిమేరలకు రాకుండా ఆపుతామంటున్నారని.. తెలంగాణలో తనను ఆపేవారు ఇంకా పుట్టలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తన ఇంటి ముందుకు వచ్చి ధర్నా చేస్తామంటున్నారని.. తాను దేనికైనా సిద్ధమని సీఎంకు సవాల్ విసిరారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతరం ఓ ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ రాజకీయ ప్రస్థానంలో అధికారం మారినా, ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరడం లేదు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాడిన భాషే నేటి సీఎం రేవంత్‌రెడ్డి వాడుతున్నారు. ఇలాగే మాట్లాడి ప్రజాగ్రహాన్ని చవిచూసిన కేసీఆర్‌ను ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారు. ఇప్పుడు ఆ సీట్లో కూర్చున్న రేవంత్‌రెడ్డి కూడా తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారు. ప్రస్తుతం రాజకీయ పరమైన నిరాశ, నిస్పృహల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. అబద్ధపు హామీలిచ్చి అసమర్థ పాలనతో అడుగడుగునా నమ్మకద్రోహం చేస్తున్నారు.సమస్యలను వదిలి గాల్లో మేడలు కడుతున్నారు. భారాస, కాంగ్రెస్ పార్టీలకు విమర్శించడం తప్ప పనిచేసే అలవాటు లేదు. నేను తెలంగాణకు ఏం చేశానో రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఈ ఒక్క నెలలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 28వేల కోట్లు ఇచ్చింది. మీ తాటాకు చప్పుళ్లకు భయపడం. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నారు. కానీ అది జరగదు. కావాలంటే రాసిపెట్టుకోండి. అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 20వ తేదీ ఉదయం 5 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో 'కౌంట్‌డౌన్' పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరవాసులు పెద్దఎత్తున పాలు పంచుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

**రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండున్నరేళ్లు అయినా.. ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసే పరిస్థితి లేదు. రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పారు. రైతు కూలీలకు రూ.12వేలు, కౌలు రైతులకు రూ.15వేలు ఇస్తామని ఇవ్వలేదు. రుణమాఫీ అరకొరగా చేసి వదిలేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగ భృతి ఏమైంది?"**

## గోదావరి-కావేరి అనుసంధానం
# తెలంగాణకు శాపం

- బాబు కళ్లలో ఆనందం కోసం సీఎం రేవంత్ జలద్రోహం
- ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొనాలి
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కొట్లాడాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు




**"గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమలసాగర్ ప్రయత్నాలు విఫలం కావడంతో..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు గోదావరి-కావేరి నదీ జలాల అనుసంధానం ప్రాజెక్టును ముందుకు తెచ్చింది. ఈ ప్రాజెక్టు వల్ల ఇటు కృష్ణా నదిలో.. అటు గోదావరిలో తెలంగాణకు శాశ్వత అన్యాయం జరుగుతుంది. మనకు జాతీయ ప్రాజెక్టు రాకుండా పోతోంది**

హైదరాబాద్: ఇది ఆంధ్రప్రదేశ్‌కు సుజలాం.. తెలంగాణకు నిష్ఫలం. చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం.. రాష్ట్రానికి రేవంత్ జలద్రోహానికి పాల్పడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి ఇంత అన్యాయం చేయలేదు" అని భారాస శాసనసభ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "ఉమ్మడి రాష్ట్రంలోనే కృష్ణా జలాల్లో తెలంగాణకు ద్రోహం చేశారు. ఇప్పుడు గోదావరి జలాల విషయంలోనూ అదే చేస్తున్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై భారాస ఎంతో పోరాటం చేసింది. దీంతో పేరుమార్చి నల్లమలసాగర్‌కు తరలించుకుపోయే కుట్రచేశారు. నదుల అనుసంధానంపై జరిగిన అనేక సమావేశాల్లో నేను స్వయంగా పాల్గొన్నా. గోదావరిలో ట్రైబ్యునల్ మాకు కేటాయించిన 968 టీఎంసీల ప్రాజెక్టుల క్లియరెన్స్ పూర్తయిన తర్వాతే.. నదుల అనుసంధానం ప్రక్రియపై ఆలోచించాలని ఆనాడే స్పష్టంచేశాం. నదుల అనుసంధానంలో 50శాతం నీళ్లు తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశాం. తెలంగాణలోని ఇచ్చంపల్లి లేదా సమ్మక్కసాగర్ నుంచి నాగార్జునసాగర్‌కు ఇంటర్‌లింకింగ్ చేయాలని పోరాటం చేశాం. సాగర్ నుంచి సోమశిల... అక్కడ్నించి కావేరికి కలపాలన్నది అప్పటి ప్రణాళిక. దీనివల్ల తెలంగాణ పరీవాహకానికీ నీళ్లందుతాయి. ఇప్పుడు రాష్ట్ర భూభాగానికి నీళ్లు రాకుండా చేసి.. నేరుగా పోలవరం నుంచి కావేరికి తరలించుకుపోయేలా ఏపీ కుట్ర చేస్తోంది. దీనికి రేవంత్ ప్రభుత్వం మద్దతిస్తోంది.

**కేంద్ర మంత్రులకు రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా?**

గోదావరి-కావేరి అనుసంధానానికి బనకచర్ల మీదుగా అనుమతిస్తే..తెలంగాణలోని పాలమూరుకు ఎన్‌వోసీ ఇవ్వండి అని కేంద్రాన్ని మన ముఖ్యమంత్రి కోరుతున్నారు.

## మేం అధికారంలోకి వస్తే
# ఉచిత విద్య, వైద్యం



సంగారెడ్డి: రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తుందని, పాలన బాధ్యతలు చేపట్టాక ఉచిత విద్య, వైద్యం అందిస్తామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. 'వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి వస్తే పాంచజన్యం పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేస్తాం. సంగారెడ్డిలో ఓ వైపు మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మరోవైపు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఇంకో వైపు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నారు. వీరి తీరుతో సంగారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరుగుతోంది.




# ఇకపై విద్యార్థుల సమస్యలపై పోరాడతాం

హైదరాబాద్: రాష్ట్రంలో భాజపా ఇకనుంచి విద్యార్థుల కోసం కూడా పోరాటం చేయనుందని భాజపా శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు, శాసనసభ, శాసనమండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలపై కూడా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించాం. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దాదాపు రూ. 12 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సమావేశంలో నిర్ణయించాం. పార్టీ నాయకుల బృందాలు జిల్లాల వారీగా విద్యార్థులను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటాయి. అనంతరం ఆ వివరాలన్నింటినీ సమీక్షించి ప్రభుత్వంపై ఏ విధంగా పోరాటం చేయాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటాం" అని మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు.

**"ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుంటే 'రైతు గోస-భాజపా భరోసా' చేపట్టి రైతుల సమస్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగాం.**

వేగుచుక్క

# తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి పెంచొద్దు.

**శాలివాహన విద్యా శిరోమణి అవార్డు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి పెంచొద్దు అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. శాలివాహన ( కుమ్మర ) ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అంబేద్కర్ భవన్లో విద్యార్థులకు విద్య శిరోమణి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదో తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. జిల్లాకు దేశానికి మంచి పేరు తేవాలని చెప్పారు. విద్యను ఎవరు దొంగిలించే అవకాశం లేదని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చన్నారు. ప్రధానంగా ప్రతి విద్యార్థి స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఫోన్లతో మంచి ఎంతో చెడు కూడా అంతకు రెట్టింపు ఉంటుందన్నారు. కుమ్మర కులస్తులు రాజకీయంగా ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, శాలివాహన కులస్తులకు ప్రత్యేక గుర్తింపునిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కుమ్మర ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ భూపతి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయికుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు కనకం గంగాధర్, సంఘ సభ్యులు హనుమాన్లు విసిగిరి గంగారం, ఆర్ కే ప్రజాపతి, సిర్పూరు చిన్నయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు చందూర్ బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీ నారాయణ, బీజేపీ నాయకులు పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

















# హాఫ్ మారథాన్ పూర్తి చేసిన "ఎస్సై దాస సుధాకర్".

**- 44 ఏళ్ల వయసులో అత్యుత్తమ ఫిట్‌నెస్ ప్రదర్శన.**

**- నేటి యువతకు ఎస్ఐ ఆదర్శం అని పలువురి అభినందన.**

వేగుచుక్క న్యూస్:హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో అవంతిక తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్‌లో నిజామాబాద్ విజిలెన్స్ మరియు ఏపీ టీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న దాస సుధాకర్ హాఫ్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. 44 ఏళ్ల వయసులో కూడా అత్యుత్తమ ఫిట్‌నెస్‌ను ప్రదర్శించిన దాస సుధాకర్ హాఫ్ మారథాన్‌ను కేవలం 2 గంటల 19 నిమిషాల 23 సెకన్లలో పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏపీ టీఎస్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో శంకర్‌రావు, సిబ్బంది దాస సుధాకర్‌ను అభినందిస్తూ, విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.



# అనుమతులు ఎందుకివ్వరు?

హైదరాబాద్: అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర సీఎంతో భేటీ కానీయకుండా.. 122 కిలోమీటర్ల మెట్రో రెండో దశను రానీయకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ భగాయత్‌లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవనం సహా రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం ఆదివారం రాత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో సీఎం మాట్లాడారు.

**అనుమతులను అడ్డుకుంటున్నదెవరు?**

"రెండున్నరేళ్లుగా 50 సార్లు దిల్లీ వెళ్లా. ఐదుసార్లు ప్రధానమంత్రి మోదీని కలిశా. అయినా అనుమతులు ఎందుకు ఆగుతున్నాయి? ఎవరు ఆపుతున్నారు? కిషన్‌రెడ్డిని ప్రజలు ఓట్లు వేసి గెలిపించలేదా? మూసీ ప్రక్షాళనకు నిధులు, ఆర్ఆర్ఆర్ నిర్మాణం, తెలంగాణలో పండిన ధాన్యం కొనుగోలు బాధ్యత ఆయనకు లేదా? రాష్ట్రంలో 75 లక్షల టన్నుల ధాన్యం పండితే 50 లక్షల టన్నులే కొంటామంటే ఎలా? పంజాబ్ నుంచి 86 శాతం, భాజపా పాలిత రాష్ట్రాల నుంచి 80 శాతం ధాన్యం కొంటున్నారు. సబర్మతి, గంగా, యమునా రివర్ ఫ్రంట్‌లను అభివృద్ధి చేసుకుంటారు కానీ.. మూసీ ప్రక్షాళన చేయకూడదా? రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో ఈ రోజు 9వ స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. భారాస నాయకులు, కేటీఆర్ చెప్పినట్లే కిషన్‌రెడ్డి వింటారని భాజపా కార్యకర్తలే ఆరోపిస్తున్నారు. తుమ్మిడిహెట్టి, మెట్రోకు అనుమతి, మూసీ ప్రక్షాళనకు నిధులు.. వడ్లన్నీ కేంద్రంతో కొనిపించడం.. ఇవన్నీ చేస్తే కిషన్‌రెడ్డికి ఎల్‌బీ స్టేడియంలో లక్ష మందితో సభ ఏర్పాటు చేసి.. గండపెండేరంతో సత్కరిస్తాం. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ మహానగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. రానున్న రెండేళ్లు నగర అభివృద్ధిపై దృష్టి సారిద్దాం. ప్రజాప్రతినిధులెవరైనా సరే.. పార్టీలకు అతీతంగా పనులు చేయించే బాధ్యత నాది.

**మహిళలకు ముందువరుసలో చోటివ్వండి**

ప్రతి సభలో మహిళలకు ముందు కూర్చునే అవకాశం ఇవ్వాలి. వేదికకు కుడివైపున మహిళలు మొదటి వరుసల్లో ఉండేలా చూడాలి. మహిళల ఆశీస్సులతోనే జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి వచ్చా. హైదరాబాద్‌లో పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ ఇలా నాలుగు రకాల పాలన ఉండేది. సమన్వయం లోపంతో సమస్యలు రావడం వల్లే మూడు కార్పొరేషన్లుగా విభజించాం. పురపాలన, పోలీసు సహా అన్ని విభాగాలను సమన్వయం చేసుకునేలా సరిహద్దులను నిర్దేశించాం. ఓఆర్ఆర్ లోపల ఉన్న 1.30 కోట్ల మందికి మౌలిక సదుపాయాల కల్పన, పాలనా సౌలభ్యం, సులభతరంగా సేవలు, సుపరిపాలన కోసం క్యూర్ ప్రాంతాన్ని ఏర్పాటు చేసి మూడు కార్పొరేషన్లుగా చేస్తే ఎన్నికల కోసమని విమర్శించడం దారుణం. నేను మల్కాజిగిరి ఎంపీగా ఐదేళ్లు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడంతో ఆశించిన అభివృద్ధి చేయలేకపోయాను. ఇప్పుడు సీఎంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం వచ్చింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**వెనకడుగు వేయం: మంత్రి శ్రీధర్‌బాబు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడల్నితూ.. "ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం. మహిళల కోసం

ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఆరు నెలల్లోనే ఆగిపోతుందని నాడు కొందరు హేళన చేశారు. అభివృద్ధి, సంక్షేమం

విషయాల్లో కేంద్ర సహకారం అందకున్నా ఏ రంగంలోనూ వెనకడుగు వేసేది లేదు. మూసీనది ప్రక్షాళన చేసి తీరుతాం. పరీవాహక ప్రాంతంలో పేదలకు నష్టం లేకుండా చూస్తాం" అని తెలిపారు.

# ఇండియన్ ఆర్మీకి ఎంపికైన "సత్యశోధక్" విద్యార్థికి సత్కారం.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ:**




భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికైనా సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి బాడాల వర్షిత్ ను ఆదివారం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య శాలువా, ప్రత్యేక జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థి దేశ రక్షణ బాధ్యతలను స్వీకరించే స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని, దేశసేవకు అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల మరియు దేశభక్తితో ముందుకు సాగితే ఏలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాధించిన ఈ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని, దేశసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నదీజలాల పై రాజీ లేకుండా చూడాలి

హైదరాబాద్:ఎల్‌నినోప్రభావంతోవర్షాభావపరిస్థితులునెలకొంటాయనివాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరిజలాల్లోమన వాటా జలాలు దక్కేలాచూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్రజలాల్లో ప్రోరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందిం చాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి సోమవారం సమీక్షనిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జలవిద్యుదత్పత్తికే మహారాష్ట్రవినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలోకడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికితెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రిఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహనకల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటలసాగుతో పాటు అవసరమైనవిత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినసమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులనుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుతపరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలోప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడువెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

న్యూఢిల్లీ:రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ

నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

వేగుచుక్క




# వండర్ వైభవ్ వచ్చేశాడు..!

**15 ఏళ్లకే టీమిండియా పిలుపు!**

**క్రికెట్ గాడ్ సచిన్ రికార్డును బద్దలు కొట్టనున్న చిన్నోడు!**

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్‌కు ఎంపికైన యువ సంచలనం**

**అండర్-19, రంజీల్లో రికార్డుల మోత.. ఐపీఎల్‌లో అరుదైన ఘనత!**

ముంబై, జూన్ 06: అనుకున్నదే జరిగింది. క్రికెట్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే అసాధారణమైన ప్రతిభతో దూసుకొస్తూ, ఏకంగా సీనియర్ జాతీయ జట్టులో స్థానం సంపాదించుకుని అందరి దృష్టినీ ఆకర్షించాడు. బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఈ యువ సంచలనానికి ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలతో పాటు ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగబోయే ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్ టీ20 స్క్వాడ్‌లోనూ చోటు కల్పించి పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది.

**రికార్డుల 'వైభవం'.. అండర్-19లోనే సత్తా చాటి!**

బిహార్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్, చాలా చిన్న వయసులోనే లీగ్ స్థాయి నుంచి అసాధారణ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

రంజీ ట్రోఫీలో సరికొత్త చరిత్ర: కేవలం 12 ఏళ్ల 284 రోజుల వయసులోనే బిహార్ తరఫున రంజీ ట్రోఫీ బరిలోకి దిగి, ఆధునిక క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.

ఆస్ట్రేలియాపై మెరుపు శతకం: ఇండియా అండర్–19 జట్టు తరఫున ఆడుతూ ఆస్ట్రేలియా అండర్–19 జట్టుపై కేవలం 58 బంతుల్లోనే శతకం బాది అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షించాడు. అండర్–19 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే ఇది రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం.

**అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు!**

దేశవాళీ క్రికెట్, జూనియర్ క్రికెట్‌లో వైభవ్ చూపిన అటాకింగ్ బ్యాటింగ్ శైలి ఐపీఎల్ ఫ్రాంచైజీలను సైతం ఆకట్టుకుంది. ఐపీఎల్ మినీ వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఈ యువ ఆటగాడిని రూ. 1.10 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. 2025 ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. తొలి సీజన్‌లోనే సత్తా చాటాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్–19లో వైభవ్ విశ్వరూపం చూపించాడు. బుమ్రా, కమిన్స్, బౌల్ట్, రబాడ, సిరాజ్ వంటి వరల్డ్ క్లాస్ బౌలర్లను ఉతికి ఆరేసి ఔరా అనిపించుకున్నాడు. టోర్నీలో ఏకంగా 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్, అత్యధిక సిక్సర్లు, సూపర్ స్ట్రైకర్, ఎమర్జింగ్ ప్లేయర్ ఇలా పలు అవార్డులను కొల్లగొట్టాడీ సెన్సేషనల్ ప్లేయర్.

**అద్భుత నైపుణ్యం.. భవిష్యత్తు సూపర్ స్టార్!**

వైభవ్ సూర్యవంశీ కేవలం రికార్డుల ఆటగాడు మాత్రమే కాదు, సాంకేతికంగా ఎంతో పరిణతి చెందిన బ్యాటర్. పవర్‌ప్లేను లీడ్ చేస్తూ బంతిని అలవోకగా బౌండరీలకు తరలించడమే కాకుండా, స్పిన్నర్లపై విరుచుకుపడుతూ భారీ షాట్లు ఆడటంలో ఇతడికి ప్రత్యేక నైపుణ్యం ఉంది. ఎడమచేతి వాటం బ్యాటర్ కావడంతో జట్టుకు లెఫ్ట్–రైట్ కాంబినేషన్‌లో అదనపు బలాన్ని ఇస్తాడు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలో ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి విదేశీ పిచ్‌లపై వైభవ్ తన అటాకింగ్ గేమ్ ప్లాన్‌తో అంతర్జాతీయ వేదికపై ఎలాంటి ముద్ర వేయబోతున్నాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భవిష్యత్తు టీమిండియా సూపర్ స్టార్‌గా మారే అన్ని అర్హతలూ ఉన్న ఈ 'వండర్ కిడ్' అంతర్జాతీయ ప్రయాణం ఘనంగా సాగాలని ఆశిద్దాం!

*భారత టీ20 క్రికెట్ జట్టులో ఊహించని భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. అంతా అనుకున్నట్లే ఐపీఎల్‌లో దుమ్మురేపిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జాతీయ జట్టులోకి వచ్చేశాడు. అలాగే టీమ్‌ఇండియా పొట్టి ఫార్మాట్ జట్టుకు సరికొత్త సారథి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు బీసీసీఐ కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించింది. సెలక్షన్ కమిటీ సుదీర్ఘ భేటీ అనంతరం తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనలతో పాటు రాబోయే ఆసియా గేమ్స్‌కు సంబంధించిన స్క్వాడ్‌లను అధికారికంగా ప్రకటించింది. అయితే, గత కొంతకాలంగా కెప్టెన్‌గా ఉన్న స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌ను ఈ స్క్వాడ్‌లలోకి అసలు ఎంపిక చేయకపోవడం గమనార్హం.*




# కెప్టెన్‌గా అయ్యర్..

## వైస్ కెప్టెన్‌గా తిలక్ వర్మ

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్‌కు జట్ల ప్రకటన**

ముంబై, జూన్ 06: మరోవైపు, తెలుగు క్రికెట్ అభిమానులకు సెలక్టర్లు పెద్ద తీపి కబురు అందించారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మను భారత టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమిస్తూ సెలక్షన్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న ప్రిన్స్ యాదవ్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు తొలిసారి భారత జట్టులో అవకాశం దక్కింది.

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌ల పూర్తి షెడ్యూల్**

- ఐర్లాండ్‌తో టీ20 సిరీస్:
- జూన్ 26: తొలి టీ20 మ్యాచ్
- జూన్ 28: రెండో టీ20 మ్యాచ్
- ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్:
- జులై 1: తొలి టీ20 మ్యాచ్
- జులై 4: రెండో టీ20 మ్యాచ్
- జులై 7: మూడో టీ20 మ్యాచ్
- జులై 9: నాలుగో టీ20 మ్యాచ్
- జులై 11: ఐదో టీ20 మ్యాచ్

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్‌రెడ్డి, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా,అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

**ఆసియా గేమ్స్‌కు ప్రత్యేక జట్టు: బుమ్రా రీఎంట్రీ!**

ఈ ఏడాది సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్ జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్ కోసం బీసీసీఐ బలమైన జట్టును సిద్ధం చేసింది. ఆసియా గేమ్స్ కోసం స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, సీనియర్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు యువ ఆల్‌రౌండర్ ప్రిన్స్ యాదవ్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు.

**ఆసియా గేమ్స్ జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి , జస్‌ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబె, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ.

# ఆఫ్గన్‌పై భారత్ హవా

**తొలి రోజే సెంచరీలతో కదం తొక్కిన రాహుల్, కెప్టెన్ గిల్!**

**తొలి రోజు ఆట ముగిసేసరికి టీమ్‌ఇండియా 368/3**

**శతకాలతో మెరిసిన కేఎల్ రాహుల్ (100), శుభ్‌మన్ గిల్ (103)**

**హాఫ్ సెంచరీలతో రాణించిన సాయి సుదర్శన్, రిషభ్ పంత్‌లి**




ముల్లాన్‌పూర్, జూన్ 06: అఫ్గానిస్థాన్‌తో జరుగుతో ఏకైక ప్రతిష్ఠాత్మక టెస్టు మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్‌ఇండియా తొలి రోజు ఆట ముగిసేసరికి తన మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 368 పరుగుల భారీ స్కోరు సాధించి తొలి రోజే మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. ప్రస్తుతం క్రీజ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103లి), వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ (50లి) పరుగులతో అజేయంగా నిలిచారు. వీరిద్దరూ అఫ్గాన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నాలుగో వికెట్‌కు ఇప్పటికే 121 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని జోడించి జట్టును పటిష్ట స్థితిలో నిలిపారు.

**టెస్టు మూడ్‌లోకి మారిన ఓపెనర్లు.. రాహుల్ క్లాస్ సెంచరీ!**

మొన్నటి వరకూ టీ20 క్రికెట్ మూడ్‌లో ఉన్న భారత ప్లేయర్లు సుదీర్ఘ ఫార్మాట్‌కు తగినట్లుగా ఎలా అలవాటు పడతారని అభిమానుల్లో కాస్త సంశయం నెలకొన్నప్పటికీ, ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఆ అనుమానాలను పటాపంచలు చేశారు. వీరిద్దరూ టెస్టు ఫార్మాట్‌కు తగినట్లుగా ఆరంభంలో ఎంతో ఆచితూచి ఆడుతూ పరుగులు రాబట్టారు. అయితే కాస్త దూకుడుగా ఆడే క్రమంలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) తొలి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముందుకు నడిపించాడు. వీరిద్దరూ కలిసి అఫ్గాన్ బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ రెండో వికెట్‌కు 139 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సాయి సుదర్శన్ (81) పరుగుల వద్ద సెంచరీకి కాస్త దూరంలో దురదృష్టవశాత్తూ అవుట్ కాగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ (165 బంతుల్లో 11 ఫోర్లతో 100) బాధ్యతాయుతమైన క్లాస్ ఇన్నింగ్స్‌తో తన శతకం పూర్తి చేసుకున్న వెంటనే పెవిలియన్ చేరాడు.

**గిల్, పంత్ పరుగుల వరద..**

ఇద్దరు సెట్ అయిన బ్యాటర్లు వెనువెంటనే అవుట్ అయినప్పటికీ.. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో అలరిస్తూ ఇన్నింగ్స్ బాధ్యతను భుజానికెత్తుకున్నాడు. మరో ఎండ్‌లో అతనికి జత కలిసిన రిషభ్ పంత్ అప్పుడప్పుడు తనదైన శైలిలో హిట్టింగ్ చేయడంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ క్రమంలోనే గిల్ టెస్ట్ కెరీర్‌లో తన 11వ శతకాన్ని (103లి) పూర్తి చేసుకోగా, రిషభ్ పంత్ సైతం ఆకట్టుకుంటూ తన 19వ అర్ధశతకాన్ని (50లి) ఖాతాలో వేసుకున్నాడు. అఫ్గాన్ బౌలర్లకు మరో వికెట్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ ఈ జోడీ తొలి రోజు ఆటను అత్యంత విజయవంతంగా ముగించింది. అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 2 వికెట్లు పడగొట్టగా, రహ్మాన్ షరిఫికి ఒక వికెట్ దక్కింది. చేతిలో ఇంకా 7 వికెట్లు ఉండటంతో భారత్ భారీ స్కోరుపై కన్నేసింది.



# నార్వే చెస్ టోర్నీ విజేత ప్రజ్ఞానంద

**టైటిల్ గెలిచిన తొలి భారతీయుడిగా**

## ప్రజ్ఞానంద రికార్డు!

ఓస్లో, జూన్ 06: నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ప్రతిష్ఠాత్మక నార్వే చెస్ టోర్నీ టైటిల్‌ను కైవసం చేసుకున్న మొట్టమొదటి భారతీయ క్రీడాకారుడిగా ఆయన చారిత్రాత్మక ఘనత సాధించారు. 20 ఏళ్ల ఈ యువ గ్రాండ్‌మాస్టర్‌కు ఇది కేవలం రెండో నార్వే చెస్ టోర్నమెంట్ మాత్రమే కావడం, ఈ చిన్న వయసులోనే చదరంగ సామ్రాజ్యాన్ని శాసిస్తున్న హేమాహేమీలను దాటుకుని అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం విశేషం.

**టోర్నీలో ప్రజ్ఞానంద అసాధారణ ప్రదర్శన**

ఈ టోర్నీని ఏకంగా ఏడుసార్లు గెలుచుకుని, ప్రపంచ నంబర్ 1 ఆటగాడిగా తిరుగులేని ఫామ్‌లో ఉన్న నార్వే స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ప్రజ్ఞానంద ఈ సిరీస్‌లో ఏకంగా రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు. టోర్నీ ఆరంభం ప్రజ్ఞానందకు ఆశించిన స్థాయిలో సాగలేదు. తొలి ఆరు రౌండ్లలో మూడింటిలో ఆయన ఓటమిని చవిచూశారు. అయితే, అక్కడి నుంచి అచంచలమైన ఆత్మవిశ్వాసంతో అద్భుతంగా పుంజుకుని.. వరుసగా నాలుగు విజయాలు సాధించి టైటిల్‌ను ముద్దాడారు.



## రామ్ పోతినేని కొత్త చిత్రం రాపో 23లోకి తిరు ఎంట్రి

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. హీరోగానే కాకుండా తొలిసారి కథ, స్క్రీన్‌ప్లే రాస్తూ దర్శకత్వ బాధ్యతలు కూడా స్వయంగా తీసుకుంటున్న ఆయన ప్రతిష్టాత్మక చిత్రం 'రాపో 23' ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌లోకి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరు అధికారికంగా చేరారు. 'క్రిష్ 3', 'జనతా గ్యారేజ్', 'గేమ్ ఛేంజర్' వంటి భారీ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన తిరు, ఈ కొత్త సినిమాకు కూడా తన ప్రత్యేకమైన కెమెరా శైలితో విజువల్ హైలైట్ ఇవ్వనున్నారు. 'రాపో 23'ను నియో-నోయిర్ క్రైమ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. రామ్ పోతినేని మార్క్ యాక్షన్, భావోద్వేగాలు కలిపిన కథను తిరు కెమెరా పనితనం మరింత ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఈ సినిమాను రామ్ పోతినేని సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించడం, అదే సమయంలో క్రియేటివ్ బాధ్యతలు కూడా చూసుకోవడం రామ్‌కు ఇది మొదటి అనుభవం కావడం విశేషం. తిరు వంటి టాప్ టెక్నీషియన్ చేరడంతో 'రాపో 23'పై అంచనాలు మరింత పెరిగాయి.





## డాన్ 3 వివాదం ముగిసింది

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'డాన్ 3' సినిమా చుట్టూ నెలకొన్న వివాదం ఎట్టకేలకు సర్దుమణిగింది. రణవీర్ సింగ్‌పై జారీ చేసిన నాన్-కోఆపరేషన్ ఆదేశాలను ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలో రణవీర్ సింగ్ తండ్రి జగ్‌జీత్ సింగ్ భవ్నానీ, సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, సీనియర్ నటి పూనమ్ ధిల్లాన్‌కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాద సమయంలో సినీ పరిశ్రమ తమకు అండగా నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పూనమ్ ధిల్లాన్ మాట్లాడుతూ, రణవీర్‌పై విధించిన ఆంక్షలు తొలగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒక నటుడిగా తనకు నచ్చిన సినిమాను ఎంచుకునే హక్కు ప్రతి కళాకారుడికీ ఉంటుందని ఆమె అన్నారు. నిర్మాతలు, నటుల మధ్య ఉన్న సమస్యలను వారు పరస్పరం పరిష్కరించుకోవడం సరైన మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. రణవీర్ తండ్రితో జరిగిన సంభాషణను వివరిస్తూ, ఈ వివాదం ఇప్పటికే పరిష్కార దశకు చేరుకుందని, అందుకే సినీ సంఘాన్ని మరింత ఇబ్బంది పెట్టకూడదని కుటుంబం భావించినట్లు పూనమ్ ధిల్లాన్ తెలిపారు. 'డాన్ 3' ప్రాజెక్ట్ విషయంలో ప్రారంభమైన ఈ వివాదం ఇప్పుడు పూర్తిగా ముగిసిందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## మూడు భారీ చిత్రాలతో రష్మిక

దక్షిణాది సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా కొనసాగుతున్న రష్మిక మందన్నకు గత ఏడాది అత్యంత ప్రత్యేకంగా నిలిచింది. ఒకటి కాదు, రెండు కాదు.. వరుసగా మూడు భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తన స్టార్‌డమ్‌ను మరోసారి నిరూపించుకుంది. విభిన్న కథలు, భిన్నమైన పాత్రలతో అలరించిన రష్మిక, దేశవ్యాప్తంగా సినీ అభిమానుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా చారిత్రక, యాక్షన్, క్రైమ్ డ్రామా చిత్రాల్లో నటిస్తూ తన నటనలోని వైవిధ్యాన్ని ప్రదర్శించింది.ఏడాది ఆరంభంలోనే విడుదలైన చారిత్రక నేపథ్య చిత్రం 'ఛావా' రష్మిక కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. ప్రము ఖ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి సంభాజీ మహారాజ్ జీవిత గాథను ఆవిష్కరించారు. సంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటించగా, ఆయన భార్య యేశుబాయి పాత్రలో రష్మిక మందన్న కనిపించింది. రాజసంతో నిండిన ఆ పాత్రలో రష్మిక చూపించిన భావోద్వేగ నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. సంభాజీ మహారాజ్ పోరాట పటిమ, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆయన సాగించిన యుద్ధం, దాంపత్య బంధంలోని అనుబంధం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ లుగా నిలిచాయి. భారీ వ్యయంతో రూపొందిన ఈ చిత్రం దేశవ్యా ప్తంగా అద్భుత విజయాన్ని సాధించి వసూళ్ల పరంగా కూడా రికార్డులు నమోదు చేసింది. 'ఛావా' విజయానంతరం రష్మిక నటించిన మరో భారీ చిత్రం 'సికందర్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన నటించిన ఈ చిత్రంపై విడుదలకు ముం దు భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురు గదాస్ తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామాలో సామాజిక, రాజకీయ అంశాలను ప్రధానంగా చూపించారు. సల్మాన్ ఖాన్‌కు జోడీగా రష్మిక కీలక పాత్రలో నటించింది. అయితే భారీ తారాగణం, ప్రచారం ఉన్నప్పటికీ సినిమా కథనం ప్రేక్షకులను పూర్తిస్థాయిలో ఆకట్టుకోలే కపోయింది. విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన రావడంతో పాటు ఆశించిన స్థాయిలో వసూళ్లు కూడా నమోదు కాలేదు. అయి నప్పటికీ రష్మిక నటనకు మాత్రం మంచి ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత విడుదలైన 'కుబేర'చిత్రం రష్మికకు మరో విజయాన్ని అందించింది. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన ఈ క్రైమ్ డ్రామాలో ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ నటులతో కలిసి రష్మిక నటించింది. ముంబై నగరంలోని మురికి వాడల జీవితం, కార్పొరేట్ ప్రపంచంలోని చీకటి కోణాలు, అక్రమ ఆర్థిక వ్యవహారాలు, మనీ లాండరింగ్ వంటి అంశాల చుట్టూ కథ సాగింది. ఇందులో సమీరా అనే ఉద్యోగిని పాత్రలో రష్మిక కనిపించి మరోసారి తన నటనతో మెప్పించింది. భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రలో సహజ నటన కనబరిచి ప్రేక్షకుల ప్రశంసలు అందు కుంది. ఒకే ఏడాదిలో చారిత్రక గాథ, యాక్షన్ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్ వంటి మూడు విభిన్న జానర్ల చిత్రాల్లో నటించి విజయాలను అందుకోవడం రష్మిక కెరీర్‌లో అరు దైన ఘట్టంగా నిలిచింది. పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న రష్మిక మంద న్న ప్రస్తుతం దక్షిణాది మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికల్లో ఒకరిగా కొనసాగుతోంది. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించేందుకు ఆమె సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.



## 'పెద్ది' వివాదంపై అనసూయ పరోక్ష వ్యాఖ్యలు

రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' సినిమా చుట్టూ ఇటీవల నెలకొన్న వివాదంపై నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ పరోక్షంగా స్పందించారు.సినిమా అనేది సమాజానికి ఒక ప్రతిబింబం మాత్రమేనని, సమాజాన్ని పూర్తిగా మార్చా ల్సిన బాధ్యత సినిమాలపైనే వేయడం సరికాద ని ఆమె అన్నారు. సినిమాలో ఏది మంచి, ఏది చెడు అనే విషయాన్ని తెలుసుకునే అవగాహన ప్రేక్షకులకు ఉండాలని ఆమె అభిప్రాయ పడ్డా రు.అదే సమయంలో రచయితలు, దర్శకులు కూడా తమ బాధ్యతను గుర్తుంచుకో వాలని అనసూయ సూచించారు. సమాజంపై సిని మాలకు ప్రభావం ఉంటుందనే విషయాన్ని కూ డా ఎవరూ మర్చిపోకూడదని ఆమె చెప్పారు. ఒకప్పుడు సినిమాల్లో హీరో అంటే మంచి వాడు, విలన్ అంటే చెడ్డవాడు అనే స్పష్టమైన విభజన ఉండేదని, కానీ ఇప్పుడు పాత్రలు మరింత సంక్లిష్టంగా మారాయని ఆమె పేర్కొన్నారు.



## 'పెద్ది'లోజాన్వీ కపూర్‌కు డబ్బింగ్ చెప్పింది ఎవరు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కించిన భారీ చిత్రం లిలి'పెద్ది'లిలి ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా ప్రదర్శితమవుతూ ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. క్రీడా నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే మంచి స్పందనను సొంతం చేసుకుని వసూళ్ల పరంగా దూసుకుపోతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, భావో ద్వేగభరిత సన్నివేశాలు, కథనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో కథానా యికగా నటించిన జాన్వీ కపూర్ కూడా తన పాత్రతో ప్రేక్షకుల ప్రశంసలు అందు కుంటున్నారు. 'అచ్చియమ్మ' అనే గ్రామీణ యువతి పాత్రలో ఆమె కనిపించగా, పల్లెటూరి అమ్మాయి అమాయకత్వం, భావోద్వేగాలు, ప్రేమను సహజంగా ఆవిష్కరించిన తీరు ంది. ముఖ్యంగా ఆమె తెరపై పలికిన సంభా షణలు ఎంతో సహజంగా ఉండటంతో ఆ పాత్రకు గాత్రం ఎవరు అందించారనే చర్చ సి నీ అభిమానుల్లో మొదలైంది. తాజాగా ఈ విషయంపై స్పష్టత వచ్చింది. 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ పాత్రకు ప్రముఖ గాయని, వ్యాఖ్యాత సమీరా భరద్వాజ్ గాత్రదానం చేసినట్లు వెల్లడైంది. ఈ విష యాన్ని స్వయంగా సమీరా సామాజిక మాధ్య మాలద్వారాఅభిమానులతో పంచుకున్నారు.